విద్య, వైద్య రంగాలకు స్వర్ణయుగం

- ఈ రెండు రంగాలకూ సీఎం జగన్ పాలనలో అధిక ప్రాధాన్యం
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిచ్చారని, ఈ రెండు రంగాలకు ఇది స్వర్ణయుగమని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. భీమిలి మండలం టి.నగరపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు. నాడు – నేడు ద్వారా పాఠశాలలు, ఆస్పత్రుల అభివృద్ధి, విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటు, అమ్మ ఒడి, విద్యా కానుక, రైతు భరోసా, ఆర్బీకేలు, ఇంటింటికీ రేషన్ పంపిణీని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు డబ్బున్న వారికి, కార్పొరేట్ సంస్థలకు, ఒక వర్గానికే మేలు చేస్తే ప్రస్తుతం సీఎం జగన్ అందరూ బాగుండాలని పాలన సాగిస్తున్నారన్నారు. ఈ తేడా ప్రజలంతా గమనించాలని కోరారు. మెడికల్ క్యాంపులు విశాలమైన ప్రదేశంలో నిర్వహించాలన్నారు. ఆరుగురు వైద్యులు, ఏడు రకాల వైద్య పరీక్షలు, 162 రకాల మందులు, 14 రకాల ఎమర్జెన్సీ కిట్లు, 18 సర్జికల్ పరికరాలతో ప్రైవేటుగా మెడికల్ క్యాంపు నిర్వహించాలంటే కనీసం రూ.10 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. దీనిని సచివాలయాల వారీగా ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తోందన్నారు. ఈ పంచాయతీలో 700 కుటుంబాలకు రూ.7.50 కోట్ల సంక్షేమ పథకాలు, రూ.3.50 కోట్ల అభివృద్ధి పనులు, 160 మందికి ఇళ్లు అందించిన వైఎస్సార్‌సీపీకే తిరిగి ఓటు అడిగే దమ్ము, ధైర్యం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.వెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, సర్పంచ్ పొట్నూరు ఛాయాగౌతమి, పొట్నూరు చంద్రశేఖర్, ఎంపీపీ దంతులూరి వాసురాజు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, తాళ్లవలస పీహెచ్‌సీ వైద్యులు ఏబీ మల్లికార్జునరావు, శోభారాణి, క్యాంప్ ఇన్‌చార్జి వైద్యులు దుర్గా కల్యాణి, రవీంద్ర నాయక్, స్పెషలిస్ట్ వైద్యులు అజ్మీర్, మురళి, సబిత, ఖన్నా, ఆరోగ్య విస్తరణ అధికారి రాజ్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ స్వాతి, ఏఎన్ఎమ్ రమణమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు కాద సూర్యనారాయణ, చెల్లూరి నగేష్, లచ్చుబుగత జగదీశ్వరరావు, పల్లా సన్యాసిరావు, శిరిగుడి ఈశ్వరరావు, అక్కరమాని అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.


వాంబేకాలనీలో నిర్వహించిన వైద్య శిబిరంలో రోగుల కళ్లు పరీక్షిస్తున్న వైద్యులు

ఆరోగ్యశ్రీతో పేదలకు మెరుగైన వైద్యం

మధురవాడ: ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తుండడంతో వారు నిశ్చింతంగా బతుకుతున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 7వ వార్డు మధురవాడ వాంబే కాలనీ యూపీహెచ్‌సీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవాడికి నాణ్యమైన విద్యతోపాటు, మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. జిల్లాకి 48 యూపీహెచ్‌సీలు కేటాయిస్తే అందులో భీమిలి నియోజకవర్గానికి 10 ఇచ్చారన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో సీఎం జగన్ రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలు తెచ్చారని, ఆస్పత్రుల్లో 48 వేల పోస్టులు భర్తీ చేశారని, ప్రతి మండలానికి 2 పీహెచ్‌సీలు ఏర్పాటు, అప్‌గ్రేడ్ వంటివి చేశారని కొనియాడారు. నియోజకవర్గంలో రూరల్‌లో 46, అర్బన్‌లో 14 కలిపి మొత్తంగా 60 వైద్య శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. జెడ్పీటీసీ కనక మహాలక్ష్మి, వైద్యులు ఎస్.ప్రశాంతి, లక్ష్మీపార్వతి, వైఎస్సార్‌సీపీ 7, 8 వార్డుల అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, గుడ్ల పోలిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కుడితి రామారావు, కల్చరల్ వింగ్ రీజినల్ కో ఆర్డినేటర్ వంకాయల మారుతీ ప్రసాద్, నాయకులు రామిరెడ్డి, ఎల్లాజీ, కాంతారావు, భాను, మంగమ్మ, తమ్మినేని వరలక్ష్మి, పిళ్లా సూరిబాబు, పిళ్లా సత్యనారాయణ, జగ్గుపల్లి నరేష్, అల్లాడ వెంకటరావు, పోతిన మూర్తిబాబు, ఎంపీ రమణమూర్తి, అల్లాడ లింగేశ్వరరావు, పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, ముదుండి రాజేశ్వరి, వరలక్ష్మి, పెంట్ర అప్పన్న, బ్రిక్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పద్మనాభం: రాష్ట్రంలో ప్రజలందరి సంపూర్ణ ఆరోగ్యమే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గంధవరంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో నిపుణులతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. శిబిరంలో 384 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వీరిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఆస్పత్రులకు రిఫర్ చేశారు. ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైద్యులు కె.స్వప్న, మణికుమారి, గోపీచంద్, రమ్య కృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, సర్పంచ్ జి.వి.కె.కె. వర్మ, ఎంపీటీసీ సభ్యుడు బి.వి.ఎస్.ఎన్.రాజు, ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్, తహసీల్దార్ కె.వేణు గోపాల్, వైఎస్సార్ సీపీ నాయకులు నెలివాడ స్వామి నాయుడు, పల్లి గోవింద, బోని సన్యాసినాయుడు, సుంకర పైడినాయుడు, సుంకర నారాయణరావు పాల్గొన్నారు.


వృద్ధురాలిని వైద్య శిబిరానికి తీసుకొస్తున్న యువకుడు


లొడగలవానిపాలెంలో వృద్ధురాలికి కళ్లద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


జగనన్న ఆరోగ్య సురక్ష కేస్ సీట్లు అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తదితరులు

ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం

ఆనందపురం : ప్రజారోగ్యం పరిరక్షణే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన వైద్య రంగానికి స్వర్ణయుగంగా మారిందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని లొడగలవానిపాలెంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్ష అని చెప్పారు. మండలంలో వైద్య సేవలను మరింత మెరుగు పరచడానికని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య పరీక్షల కేంద్రం, శొంఠ్యాంలో రెండో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శొంఠ్యాంలోనే కోట్లాది రూపాయలతో ఆయుష్ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అవి పూర్తయితే ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని వివరించారు. చంద్రబాబు బడాబాబులకే లబ్ధి చేకూర్చే విధంగా పథకాలు అమలు పరిచారని, వాటి వల్ల సొంత కులస్తులకు, వారి పార్టీ నాయకులు, కార్యకర్తలకే లబ్ధి చేకూరిందన్నారు. రోగులు ఆస్పత్రికి వెళ్లిన వెంటనే వైద్య సేవలు సత్వరమే అందేలా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు 48 వేల సిబ్బంది పోస్టులను సీఎం జగన్ భర్తీ చేశారని వివరించారు. అనంతరం కళ్లద్దాలు పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లొడగల రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు రౌతు శ్యామల, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, మజ్జి వెంకటరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ పాండ్రింకి శ్రీను, తహసీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో అడపా లవరాజు, ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు గంగునాయుడు, షహనాజ్, సహకార సంఘం అధ్యక్షుడు పాండ్రింకి అప్పారావు, నాయకులు బంక సూర్యనారాయణ, లొడగల వెంకట రమణ, పిన్నింటి వెంకట రమణ, రౌతు అప్పలరాజు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నేడు

తగరపువలస: భీమిలి మండలం మజ్జిపేటలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు సర్పంచ్ మజ్జి సూరినాయుడు తెలిపారు. అదేవిధంగా పద్మనాభం మండలం రేవిడిలోనూ శిబిరం నిర్వహించనున్నారు.

క్లుప్తంగా

రాస పోలమాంబకు ప్రత్యేక అలంకరణ



తగరపువలస: భీమిలి మండలం మజ్జివలస కూడలిలోని రాస పోలమాంబ అమ్మవారిని ఆలయ కమిటీ ప్రతినిధులు మంగళవారం ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని మజ్జివలస, లక్ష్మీపురం ప్రజలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఆర్‌వీపురం విద్యార్థికి అభినందనలు


చరణ్‌తో హెచ్‌ఎం శంకరరావు, ఉపాధ్యాయులు

పద్మనాభం: మండలంలోని ఆర్‌వీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న టి.చరణ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి అండర్ – 14 ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థి చరణ్‌ను హెచ్‌ఎం విజినిగిరి శంకరరావు, ఎస్‌ఎమ్‌సీ ఎక్స్ ఆఫీషియో మెంబర్ మరగడ అప్పారావు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు సీహెచ్.రవికుమార్, రెడ్డిపల్లి శంకరరావు పాఠశాలలో మంగళవారం అభినందించారు.

మందుబాబులకు రూ.1.10 లక్షల జరిమానా

పీఎం పాలెం: మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు చిక్కిన మందుబాబులకు న్యాయమూర్తి రూ.1.10 లక్షల జరిమానా విధించారు. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమ్మాది, కారుషెడ్ కూడలి, బీచ్ రోడ్డు, మారికవలసలో నిర్వహించిన తనిఖీల్లో 22 మందిపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిని ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున జరిమానా విధించారని ఎస్‌ఐ మురళీకృష్ణ తెలిపారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఫర్నీచర్ వితరణ


ఫర్నీచర్‌తో ఆదిమూలం బ్రదర్స్

తగరపువలస: చిట్టివలసలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు స్థానిక శ్రీమణికంఠ స్వీట్స్ అండ్ బేకరీ యజమానులు ఆదిమూలం నాగరాజు, సత్యనారాయణ రూ.20వేల విలువైన ఫర్నీచర్ మంగళవారం అందించారు. వీటిలో విద్యార్థులు, అధ్యాపకులకు అవసరమైన బ్లాక్‌బోర్డులు, కుర్చీలు, టేబుళ్లు ఉన్నాయి. వీటిని వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబుకు అందించారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ అధ్యాపకుడు జి.లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నవంబర్ 3 నుంచి యూత్ కాన్‌క్లేవ్ - 2023

కొమ్మాది: భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగానికి అనుబంధంగా గల సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ బోర్డు, ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజినీరింగ్ సంయుక్తంగా జాతీయ స్థాయి యువ సమ్మేళనం యూత్ కాన్‌క్లేవ్ – 2023ను ఈ ఏడాది నవంబర్ 3, 4న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించనున్నట్లు వీసీ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో నైపుణ్యాలు వెలికితీయడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న యువ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, రీసెర్చ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజాపప్పు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న గీతం వర్సిటీ ప్రతినిధులు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

ఆనందపురం : మండలంలోని వేములవలసలోని గాయత్రి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు మంగళవారం అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ రఘురామ్ మాట్లాడుతూ మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమన్నారు. మైనర్లు వాహనం నడపరాదని, మితిమీరిన వేగంతో వెళ్లరాదని, లెసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించరాదని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్‌ఐ రఘురామ్

8న మిస్సెస్ వైజాగ్ - 2023 పోటీలు

కొమ్మాది: భీమిలి బీచ్ రోడ్డు తిమ్మాపురంలో గల వైజాగ్ ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో ఈ నెల 8న మిస్సెస్ వైజాగ్ – 2023 పోటీలు నిర్వహించనున్నట్లు అడ్మినిస్ట్రేటివ్ చైర్మన్ కంటిపూడి వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 8న సాయంత్రం 5 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, సెంటర్ అధ్యక్షుడు కాయల వెంకటరెడ్డి, డైరెక్టర్లు ఎమ్ఎస్ఎన్ రాజు, కోశాధికారి గోపీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలకు 23 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు.

డైట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక


డైట్‌లో సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

భీమునిపట్నం: భీమిలిలోని జిల్లా విద్య శిక్షణ సంస్థలో (డైట్)లో 1979 – 80లో చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయంగా కలుసుకున్నారు. 43 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత అందరూ ఓ చోట చేరడంతో భావోద్వేగాలకు గురయ్యారు. అనేక ప్రాంతాల్లో స్థిరపడిపోయిన వీరు ఇప్పుడు ఇలా కలుసుకోవడంతో ఎంతో ఆనందపడిపోయారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగ క్షేమాలు, కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన అప్పటి గణిత అధ్యాపకుడు జి.వెంకటరావును ఘనంగా సత్కరించారు. అప్పట్లో వీరితో చదువుకున్న 25 మంది విద్యార్థులు, ముగ్గురు అధ్యాపకులు చనిపోవడంతో వారందరికీ నివాళులర్పించారు. బి.రామారావు, ఎల్.ముత్యాలనాయుడు, కె.ముత్యాలనాయుడు, కె.అప్పారావు, లక్ష్మి, ప్రస్తుత డైట్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్యాయత్నం

కొమ్మాది: ప్రేమ విఫలమై ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన బీచ్‌రోడ్డులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... అనకాపల్లి జిల్లా రావికమతం ప్రాంతానికి చెందిన మనపర్తి వెంకట పవన్ కుమార్ విప్రోలో పని చేస్తున్నాడు. ఈయన మారికవలస ప్రాంతంలో ఉన్న దేవరాపల్లి వెంకటేష్ అనే స్నేహితుని ఇంటికి మంగళవారం వచ్చాడు. కొద్దిసేపటి తర్వాత బయటకు వెళ్తానని చెప్పి స్నేహితుని బైక్ తీసుకుని కాపులుప్పాడ సమీపంలో గల గ్రేహౌండ్స్ వద్దకు చేరుకున్నాడు. అక్కడ పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకుని ఆత్మహత్యకు యత్నించాడు. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న వారు గమనించి మంటలు ఆపి 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. తన ప్రేమ విఫలం కావడంతో ఆత్మహత్యకు యత్నించినట్లు పవన్ తెలిపినట్లు భీమిలి సీఐ డి.రమేష్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా వడ్డీపోలమ్మ ఉత్సవం


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

భీమునిపట్నం: భీమిలిలో వడ్డీపోలమ్మ ఉత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆనుకుని ఉన్న అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

విశేషంగా అప్పన్న నిత్యకల్యాణం


మాంగళ్యధారణ ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం నిత్య కల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు ప్రసాదం అందజేశారు.

PUBLIC NOTICE

This is inform the general public that Sri Cheepula Bharah, S/o. Ch. Gopi and Sri Cheepulla Gopi, S/o. Ch. Ellayya intends to purchase the schedule property i.e., A site measuring an txtent of 68.20 Sq.yds or 57.02 Sq.mts being undivided and unspecified shar out of the total extent of 682 Sq.yds together with Flat No.501 in Fourth floor of "NEHA RESIDENCY" from Sri Karupurapu Venkata Subbaraya Syama Sunder and two others, under Regd. Development Agreement coupled with GPA Doc. No. 3149/2020 in the SRO, Visakhapatnam. But, it was informed by Smt. Myneni Ragini, that she had lost her original title deed i.e. original sale deed bearing Document no. 9451/1985 dt. 29-08-1985 registered with the SRO, Visakhapatnam, on 18-01-2022 at I Town Area, Visakhapatnam and that she immediately reported the matter to the police but the same was not traceable and a 'Not Traceable' certificate dt. 26-02-2022 was issued by I Town police to this effect.

Sri Cheepula Bharah, S/o. Ch.Gopi and Sri Cheepulla Gopi, S/o. Ch. Ellayya, intending to purchase the schedule property has approached State Bank of India, NAD Kotha Road Branch -010108, Visakhapatnam for grant of housing loan by creating mortgage over the schedule property. Any person's having any claim/ objections whatsoever, in respect of the schedule property is/ are requested to inform the same to the undersigned, in writing, within 7 days from the date of publication of this notice, failing which, the claim/s, if any, shall be deemed to have been waived.

SCHEDULE OF THE PROPERTY

All the piece and parcel of site measuring 68.20 Sq.yds or 57.02 Sq.mts being undivided and unspecified share out of the total extent of 682 Sq.yds, together with Flat No. 501 in Fourth floor with a super builtup area 1750 Sft., (inclusive of common areas etc.,) which is now constructed upto slab level in Second floor and one car parking space 80 Sft., of "NEHA RESIDENCY", constructed in Plot Nos. C-1 and C-2 (as per LRS) situated at Main Village, Yendada, Revenue Ward No. 6, covered by S.No.14/2 of Yendada Village, within the limits of GVMC, Visakhapatnam District.
Boundaries of site: **East:** Vacant site belongs to Others, **West:** Dhalri Residency in Plot No. B1 & B2, **North:** Vacant site belongs to Others, **South:** 30 Feet wide Road.
Boundaries of Flat: **East:** Open Setback Space, **West:** Lift, Common Corridor and Staircase, **North:** Open Setback Space, **South:** Open Setback Space.

D.V. RAMA CHANDRA REDDY, Advocate
D.No. 53-16-59/1, Maddilapalem,
P&T Colony Post, Visakhapatnam-13
Cell: 9440138870
Visakhapatnam
Dt: 28-09-2023

సుపరిపాలనకు చిరునామా సచివాలయ వ్యవస్థ

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం : ప్రజా సమస్యలు గుర్తించి గ్రామ స్థాయిలోనే పరిష్కరించడంలో సచివాలయ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చందక పంచాయతీలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికి జై జగన్, జై ముత్తంశెట్టి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పాలనలో ప్రతి చిన్న విషయానికి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. అక్కడ కూడా టీడీపీ నాయకులు, వారి అనుచరులకే పనులు జరిగి సామన్యులకు అన్యాయం జరిగేదన్నారు. ముఖ్యంగా పింఛన్లు, కాలనీ ఇళ్లు కార్యకర్తలకే మంజూరు చేసుకునే వారని ఆరోపించారు. లంచం లేనిదే ఏ పనీ జరిగేది కాదన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పేదరికమే అర్హతగా రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ ప్రజా మన్నలను పొందుతున్నారని వివరించారు. చంద్రబాబు పాలనలో పేదలు అనారోగ్యానికి గురైతే ఆస్తులు అమ్ముకుని ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ఇంటి ముంగిటే వైద్యం అందుతోందన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిన తర్వాత వలంటీర్ల సహకారంతో స్థానికంగానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తోందని వివరించారు. మరలా జగన్ మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే ఆలోచన ప్రజలలో బలంగా నాటుకుపోయిందన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల లబ్ధి వివరాలతో కూడిన కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. స్థానికులు తెలిపిన పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా మిగతా వాటికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో అడపా లవరాజు, తహసీల్దార్ లోకవరపు రామారావు, సర్పంచ్ బంక శ్రీను, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రింకి శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు విజినిగిరి అప్పలనాయుడు, నాయకులు గుసిడి వెంకటరమణ, లోలుగు రాజు, పిన్నింటి వెంకట రమణ, బీఆర్‌బీ నాయుడు, గండ్రెడ్డి శ్రీనువాస్, కోరాడ అప్పలస్వామి నాయుడు, బొట్ట రామకృష్ణ, చందక సూరిబాబు, పాలూరి బంగారు నాయుడు, లొడగల నరిసింగరావు పాల్గొన్నారు.


చందకలో వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు

గ్రామాల అభివృద్ధితోనే సమాజ ప్రగతి

మధురవాడ: పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అన్న విషయాన్ని అంతా గుర్తించుకోవాలని, గ్రామాల అభివృద్ధితోనే సమాజం ప్రగతి పథంలో పయనిస్తుందని వీడీఎం – ఇండియా ఓన్ ది మూవ్ ఎన్‌జీవో వ్యవస్థాపక చైర్మన్ ఆచార్య అజిత్ కుమార్ అన్నారు. మధురవాడ గాయత్రి విద్యా పరిషత్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం కళాశాల, వీడీఎం – ఇండియా ఆన్ ది మూవ్ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో విలేజ్ రీ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా అజిత్ కుమార్ మాట్లాడుతూ గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం నెరవేర్చేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాల అభివృద్ధితో పోలిస్తే గ్రామాలు వెనుకబడి ఉన్నాయన్నారు. అనంతరం ఒప్పంద పత్రాలపై ఇరువర్గాల ప్రతినిధులు సంతకాలు చేశారు. కార్యక్రమంలో జీవీపీ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీజీఎస్ మూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కుమార్ గోస్వామి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధీర్ పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలతో అజిత్ కుమార్ తదితరులు